క్లుప్తంగా

గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కథలాపూర్: మండలంలోని తుర్తి గ్రామంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబుకు శుక్ర వారం స్థానిక ప్రజాప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. అంబారిపేట–తుర్తి గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మించాలని, అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ భవనం పూర్తి చేయించడానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. గ్రామ శివారులో డబుల్‌బెడ్రూం ఇళ్లు పూర్తయినందున ప్రారంభోత్సవం చేయాలని విన్నవించినట్లు సర్పంచ్ కొలకాని శేఖర్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ తెలిపారు.

అల్లీపూర్‌లో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలి



వినతిపత్రం సమర్పిస్తున్న బీజేపీ నాయకులు

రాయికల్: మండలంలోని అల్లీపూర్ గ్రామంలో పదో తరగతి సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ బీజేపీ నాయకులు పడాల తిరుపతి, ఉదుత రవీందర్, జున్ను సంతోష్, ఎర్రవేని రవి, అత్తినేని నాగరాజు శుక్రవారం డిప్యూటీ డీఈవోను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లీపూర్‌లో పదో తరగతి కేంద్రం ఏర్పాటు చేస్తే అల్లీపూర్‌లోని బీసీ గురుకుల, ఉప్పుమడుగు కేజీబీవీ విద్యార్థులకు ఎంతో దోహదపడుతుందన్నారు. అనంతరం ఎంపీ ధర్మపురి అర్వింద్ ఈ విషయంపై జేసీ దేవసేనకు ఫోన్ ద్వారా సమస్య వివరించారు.

పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలి

రాయికల్: మండలంలోని అల్లీపూర్ గ్రామంలో పదో తరగతి సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ ఎంపీటీసీ మోర విజయలక్ష్మి శుక్ర వారం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే సెంటర్ ఆవశ్యకత గురించి డీఈవో దృష్టికి తీసుకెళ్లారు.

విద్యార్థులు లక్ష్యసాధనకు శ్రమించాలి



బహుమతి ప్రదానం చేస్తున్న ప్రభాకర్

మల్లాపూర్: విద్యార్థులు లక్ష్యసాధన కోసం శ్రమించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సాంబారి ప్రభాకర్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ప్రధానమంత్రి మోడీ పరీక్ష పే చర్చా కార్యక్రమాన్ని ఆయన విద్యార్థులతో వీక్షించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల దశలోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని శ్రమించాలని సూచించారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్‌గౌడ్, రాష్ట్ర నాయకులు సురభి నవీన్‌కుమార్, మండలాధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీ గున్నాల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, నాయకులు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం నవీన్‌రెడ్డి, శ్రీశైల మల్లేశ్‌యాదవ్, కష్టమూర్తి, ఎర్ర రమేశ్, ప్రిన్సిపాల్ అలీమొద్దిన్ పాల్గొన్నారు.

ఫిబ్రవరి 1 నుంచి బ్రహ్మోత్సవాలు



ముస్తాబైన లక్ష్మీనృసింహస్వామి ఆలయం

కొడిమ్యాల: మండలంలోని నల్లగొండ లక్ష్మీనృసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 1 నుంచి 5 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి మారుతి తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఫిబ్రవరి 3న స్వామివారి కల్యాణోత్సవం, 5న రథోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

ధర్మపురి: మండలంలోని నేరెల్లలో శుక్రవారం కంటివెలుగు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాకారులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సంస్కృతిక సారథి కళాబృందం ఆధ్వర్యంలో పాటలు, నృత్య ప్రదర్శనలతో ప్రజలకు అవగాహన కల్పించారు. సర్పంచ్ పలిగిరి వసుందర సత్యం, ఉపసర్పంచ్ జాజాల శంకర్, కళాకారులు పలిగిరి రాజేందర్, మల్లిక్ తేజ, మహిపాల్, లింగ శ్రీనివాస్, అర్చన, రమ్య పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణకు అడ్డుకట్ట

- అడవుల రక్షణకు చర్యలు ప్రారంభించిన అటవీశాఖ
- సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో 105 కిలోమీటర్ల ఫైర్‌లైన్ల ఏర్పాటు



అటవీప్రాంతంలో బ్లోవర్లతో ఫైర్‌లైన్ ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

సారంగాపూర్: అటవీప్రాంతాల్లో వేసవిలో జరిగే అగ్ని ప్రమాదాలను నివారించడానికి అటవీశాఖ చర్యలు ప్రారంభించింది. వేసవి కంటే ముందే అడవుల్లో చెట్ల ఆకులు రాలి ఎండిపోయి, ఏ చిన్న అగ్గిరవ్వ పడినా క్షణాల్లో అడవుల్లో మంటలు వ్యాపించడంతో తీవ్ర నష్టం వాటిల్లుతుంది. ఈక్రమంలో ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటోంది.

అడవుల్లో అగ్నితో నష్టం ఇలా..

సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో విస్తారంగా అడవులు ఉన్నాయి. జనవరి నుంచే వాతావరణ పరిస్థితుల కారణంగా ఆకురాలడం మొదలవుతుంది. ఈ నెల చివరి వరకు అడవుల్లోని నేలపై ఎండిన ఆకు పరిచినట్లు ఉంటుంది. ఎండిన ఆకులపై ఏ చిన్న అగ్గికణిక పడినా క్షణాల్లో ఎండిన ఆకులు మంటలు అంటుకుని భారీగా నష్టం జరుగుతుంది. ప్రధాన రోడ్ల వెంట వెళ్లే వారు, పశువులు, మేకలు, అడవుల్లో ఇతర అవసరాల కోసం వెళ్లే వారు అడవుల్లో సిగరెట్, బీడి కాల్చి వదిలిపెడితే ఆకులకు మంటలు అంటుకుని కిలోమీటర్ల మేర మంటలు వ్యాపిస్తున్నాయి. దీంతో హరితహారంలో, ఇతర కార్యక్రమాల కింద ఏటా అటవీశాఖ నాటుతున్న వందలాది రకాల విలువైన చెట్లు వానాకాలంలో నాటినవి ఏపుగా పెరిగి, ఎండాకాలం వచ్చేసరికి మంటల్లో బూడిదవుతున్నాయి. ప్రతి ఏటా ఈ తంతు కొనసాగుతుండడంతో గడిచిన మూడేళ్ల నుంచి అటవీ శాఖ అగ్ని ప్రమాదాల నుంచి అడవులను కాపాడడానికి ఫైర్‌లైన్ల ఏర్పాటును ప్రారంభించింది.

ఫైర్‌లైన్ల ఏర్పాటు..

రోడ్డు వెంట ఈ ఫైర్‌లైన్లను విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నారు. తారు రోడ్డు, మట్టిరోడ్ల వెంట ఆకు రాలితే రోడ్డు వెంట ఎండిన ఆకులను బ్లోవర్‌లు వదిలే గాలి సాయంతో ఎండిన ఆకులను ఒక చోటకు గాలి ద్వారా లైన్‌గా తీసుకొచ్చి ఆన్‌లైన్‌ల్లోకి తీసుకొచ్చిన ఆకులను కాల్చివేస్తారు. దీంతో రోడ్డు వెంట వెళ్లే వారు ఎవరైనా అగ్గి వదిలితే లైన్ వరకు వారు వదిలిన అగ్గి విస్తరించి అడవుల్లోకి వెళ్లకుండా అక్కడే ఆగిపోవడానికి ఈ ఫైర్‌లైన్ హద్దుగా పనిచేస్తుంది.

105 కిలోమీటర్ల మేర ఏర్పాటు..

సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో అటవీశాఖ 105 కిలోమీటర్ల ఫైర్‌లైన్లను ఏర్పాటు చేస్తుంది. ఉపాధిహామీ కూలీలతో గత సంవత్సరం ఫైర్ లైన్లు ఏర్పాటు చేయగా, ఈ సంవత్సరం కూలీలు వరినాట్ల పనుల్లో ఉండడంతో బ్లోవర్‌ల ద్వారా ఈ లైన్లను ఏర్పాటు చేస్తున్నారు. దాదాపు ఫైర్ లైన్ల ఏర్పాటుకు అటవీశాఖ రూ.5లక్షల వరకు వ్యయం చేస్తుంది. జగిత్యాల వచ్చే ప్రధాన రహదారి వెంట లక్ష్మీదేవిపల్లి–సారంగాపూర్ గ్రామాల మధ్య, రేచపల్లి వరకు, అర్పపల్లి గ్రామ శివారుల్లో, రంగపేట–లక్ష్మీదేవిపల్లి మధ్య, సారంగాపూర్, బట్టపల్లి గ్రామాల మధ్య, రేచపల్లి–పోతారం గ్రామాల మధ్య, రంగపేట–నాగునూర్ గ్రామాల మధ్య ఏర్పాటు చేస్తున్నారు. బీర్‌పూర్ మండలంలో బీర్‌పూర్ ఘాట్‌ప్రాంతంలో, కొల్వాయి–తుంగూర్ గ్రామాల మధ్య, రేకులపల్లి తదితర గ్రామాల్లో ఫైర్‌లైన్లను ఏర్పాటు చేసే పనులు చేపట్టారు.

ప్రజలు అడవులను సొంత ఆస్తిగా భావించాలి



ప్రజలు అడవులను తమ సొంత ఆస్తిగా భావించాలి. అడవుల్లోకి ఎవరైనా అగిపెట్టె, లైటర్, ఇతర మంటలు వ్యాపించే వాటిని తీసుకెళ్తే వారిపై కేసు నమోదు చేస్తాం.

– మహేశ్, సెక్షన్ అధికారి సారంగాపూర్, రంగపేట

నిధుల మళ్లింపుపై సర్పంచుల ఆగ్రహం

- మండల సభలో అధికారుల తీరుపై మండిపాటు
- వాడీవేడిగా పెగడపల్లి సర్వసభ్య సమావేశం



నిరసన వ్యక్తం చేస్తున్న సర్పంచులు

పెగడపల్లి: గ్రామ పంచాయతీ ఖాతాల్లో నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మళ్లించడంపై విపక్షానికి చెందిన బతికపల్లి, నంచర్ల సర్పంచులు శోభారాణి, మహేందర్‌రెడ్డి ప్రభుత్వ పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెగడపల్లి మండల సమావేశం ఎంపీపీ గోలి శోభ–సురేందర్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం వాడివేడిగా జరిగింది. సర్పంచుల ప్రమేయం లేకుండా నిధులను ఎలా దుర్వినియోగం చేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. అధికారులు తమను ఒత్తిడి చేసి పనులు చేయిస్తున్నారని చేసిన పనులకు సకాలంలో బిల్లులు ఎందుకు చెల్లించడం లేదని వారు ప్రశ్నించారు. బిల్లులు ఇవ్వకపోవడంతో అప్పులపాలు కావాల్సి వస్తోందని పేర్కొంటూ సర్పంచ్ శోభారాణి బ్యాంకులో రుణం తీసుకున్న రశీదును చూపిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. మళ్లించిన నిధులను వెంటనే గ్రామ పంచాయతీల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఏసీడీ పేరిట వినియోగదారుల నుంచి విద్యుత్ అధికారులు అధిక బిల్లులు వసూలు చేస్తున్నారని ల్యాగలమర్రి ఎంపీటీసీలు అంజయ్య, అనసూర్య వాపోయారు. మండల విద్యాధికారి శ్రీనివాస్ సమావేశానికి హాజరు కాకుండా సీఆర్పీని పంపడంతో ఎంపీటీసీ అంజయ్య అసహనం వ్యక్తం చేశారు. మండల సమావేశాలకు అన్నిశాఖల అధికారులు హాజరు కానప్పుడు, సమావేశాలు ఎందుకని ఎల్లాపూర్ ఎంపీటీసీ రవి అన్నారు. మన ఊరు–మనబడి కింద చేస్తున్న పనులకు సకాలంలో బిల్లులు చెల్లించాలని సర్పంచ్ మహేందర్‌రెడ్డి కోరారు. రామబద్రునిపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో ఏళ్ల నుంచి ఖాళీగా ఉన్న ఆయా పోస్టును భర్తీ చేయాలని సర్పంచ్ రాజేశ్వర్‌రావు సీడీపీవో నర్సింగారాణిని కోరారు. గ్రామాలకు మిషన్ భగీరథ నీరు రావడం లేదని అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు సర్పంచులు ఆరోపించారు. మండల సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీపీ ఆదేశించారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యమని గుర్తించి సమష్టిగా కృషి చేయాలని కోరారు. ఎంపీడీవో పుల్లయ్య, మిషన్ భగీరథ గ్రిడ్ డీఈఈ రోహిత్, వైస్ ఎంపీపీ గంగాధర్, విండో చైర్మన్ వేణుగోపాల్, సీడీపీవో నర్సింగరాణి, వైద్యాధికారులు విక్రమ్, నరేశ్, ఏవో జ్యోతి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఏఈలు శ్రీనివాస్, మధు, హరిబాబు, రాహుల్, శంషేర్ అలీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మహేశ్వరి, సుభద్ర, ఏపీవో వేణు, ఏపీఎం సమత పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



నియామక పత్రం అందిస్తున్న నర్సింగరావు

మెట్‌పల్లి: టీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి నర్సింగరావు సూచించారు. ఈ మేరకు పట్టణంలోని పలు వార్డులకు మహిళా విభాగం ఇన్‌చార్జిలను నియమించారు. కాగా శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారికి ఆయన నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన పలు హామీలను అమలు చేయడంలో టీఆర్‌ఎస్ విఫలమైందని ఆరోపించారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త ఇప్పటి నుంచే శ్రమించాలని పిలుపునిచ్చారు. నాయకులు జువ్వాడి కృష్ణారావు, అందె భవితరాణి, కొమిరెడ్డి లింగారెడ్డి, హఫీజ్, వెంకటస్వామి, అందె మారుతి పాల్గొన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ సంఘం భవనానికి నిధులు



మంజూరు పత్రం అందజేస్తున్న మంత్రి ఈశ్వర్

పెగడపల్లి: మండలంలోని దీకొండ గ్రామ ఎస్సీ కమ్యూనిటీ సంఘం భవన నిర్మాణం కోసం రూ.5లక్షలు మంత్రి ఈశ్వర్ మంజూరు చేశారు. కరీంనగర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాన్ని శుక్రవారం సంఘం నాయకులకు అందజేశారు. బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు సురేందర్‌రావు, నాయకుడు గొర్రె ప్రశాంత్ పాల్గొన్నారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి



రాయికల్: కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

రాయికల్: కంటి వెలుగును గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సంతోష్‌కుమార్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని సింగరావుపేట గ్రామంలో కంటి వెలుగు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం అల్లీపూర్ గ్రామంలోని నర్సరీని పరిశీలించారు. సర్పంచ్ రాంచందర్‌రావు ఉన్నారు.

కార్యక్రమం పరిశీలన

కథలాపూర్: మండలంలోని దుంపేటలో కంటివెలుగు కార్యక్రమాన్ని మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్‌రావు శుక్రవారం పరిశీలించారు. గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని వైద్యసిబ్బందికి సూచించారు. అనంతరం కలిగోటలో పర్యటించారు. నేషనల్ అవార్డుకు కలిగోట గ్రామపంచాయతీ తరఫున పంపించిన నివేదికలను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీవో గంగాధర్, వైద్యాధికారి సురేంద్ర, సర్పంచ్ ధరావత్ సరోజ, కార్యదర్శి రాజశేఖర్ ఉన్నారు.

పకడ్బందీగా అమలు చేయాలి

మల్లాపూర్: మండలంలోని పాతదాంరాజుపల్లిలో కంటివెలుగు పథకంపై మండల వైద్యాధికారి డాక్టర్ వాహిని అవగాహన కల్పించారు. సర్పంచ్ మైదాసు శ్రీనివాస్, ఎంపీటీసీ క్యాతం సుజాత, హెల్త్ సూపర్‌వైజర్లు ఇందిర, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, నాయకులు కాటిపెల్లి ఆదిరెడ్డి పాల్గొన్నారు.

మల్లన్న జాతరకు ముస్తాబు

కోరుట్లరూరల్: మండలంలోని సంగెం గ్రామంలోని మల్లన్న ఆలయంలో శనివారం నుంచి జాతర ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం ఆలయంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. కాగా శనివారం స్వామివారికి గంగస్నానం, ఎదుర్కోలు, పుట్ట బంగారం, సాయంత్రం మైలలు నిర్వహిస్తారు. అలాగే ఆదివారం ఉదయం మల్లన్న పట్నాలు, సాయంత్రం బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి స్వామివారికి సమర్పిస్తారు. సోమవారం జోగుఎత్తుట, మంగళవారం ఉదయం అగ్ని గుండాలు, మధ్యాహ్నం మల్లన్న పట్నాలతో జాతర ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు వివరించారు.

సంక్షిప్త వార్తలు

✦నియామకం

రాయికల్: అంబేడ్కర్ మాదిగ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడిగా లింగంపల్లి రాజేశ్, ఉపాధ్యక్షుడిగా సుంకె గంగరాజం, కోశాధికారిగా మారంపల్లి రాములు, సంయుక్త కార్యదర్శులుగా చిన్న గంగరాజు, అగ్గిమల్ల బుచ్చయ్య శుక్రవారం ఎన్నికయ్యారు.

✦ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా సతీశ్

ధర్మపురి: మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా అరికెల్ల సతీశ్‌ను నియమించినట్లు జిల్లా కన్వీనర్ దుమాల గంగారాం తెలిపారు. ధర్మపురిలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో శుక్రవారం ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు తీగళ ప్రదీప్‌గౌడ్ నాయకత్వంలో ఎంఎస్పీ బలోపేతానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. దళిత సంఘాల రాష్ట్ర కార్యదర్శి పారపెల్లి రాజమల్లయ్య, నాయకులు ఉపారపు రాజనర్సు, నియోజకవర్గ కన్వీనర్ బోనగిరి కిషన్, జిలపెల్లి రవి పాల్గొన్నారు.

✦యాదవ సంఘం అధ్యక్షుడిగా లక్ష్మీరాజం

గొల్లపల్లి: గొల్లపల్లిలో శుక్రవారం జరిగిన యాదవ సంఘం ఎన్నికల్లో సంఘం మండల అధ్యక్షుడిగా తొట్ల లక్ష్మీరాజం ఎన్నికయ్యారు. లక్ష్మీరాజం గతంలో చిల్వకోడూర్ సంఘం అధ్యక్షుడిగా పనిచేశారు. ఎన్నికల్లో సంఘం బాధ్యులు మల్లేశ్‌యాదవ్, వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఏసీడీ చార్జీలను వెంటనే రద్దు చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

గొల్లపల్లి: ఏసీడీ విద్యుత్ చార్జీలు వెంటనే రద్దు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరుగంటి భార్గవరాం డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన గొల్లపల్లిలో మాట్లాడారు. విద్యుత్‌శాఖ సామాన్య ప్రజలపై ఏసీడీ చార్జీల పేరుతో అదనంగా భారం మోపుతోందని ఆరోపించారు. వెంటనే ఏసీడీ చార్జీలు రద్దుచేసి, నిరంతర 24 గంటల విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతులు, కార్యకర్తలతో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు బంగురపు తిరుపతి, జిల్లా కార్యదర్శి కాళ్ల రాజయ్య, మామిడిపల్లి రమేశ్, పల్లెర్ల నారాయణ, మాజీ సర్పంచ్ పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్



కల్వర్టులు వెడల్పు చేయండి సారూ..

కథలాపూర్: మండలకేంద్రం నుంచి భూషణరావుపేట, పెగ్గెర్ల గ్రామాలకు వెళ్లే మార్గంలో ఇటీవల తారురోడ్డు నిర్మించారు. ఈ రోడ్డులో మూడు కల్వర్టులు వెడల్పు తక్కువగా ఉండటంతో వాహనదారులు గమనించకుండా వెళ్తే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. రాత్రివేళల్లో ఎదురెదురుగా వాహనాలు వస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులు స్పందించి కల్వర్టులను వెడల్పుగా నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సంప్రదించాల్సిన అధికారిపేరు : వెంకటరమణ, ఆర్‌అండ్‌బీ, డీఈ, మెట్‌పల్లి
ఫోన్ నంబర్ 94408 18426

గెలుపోటములను సమానంగా తీసుకోవాలి



ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

మల్యాల: విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండాలని, జీవితంలో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. కష్టసుఖాలు జీవితంలో సహజమని, చిన్నపాటి అపజయాలకే కుంగిపోకుండా, విజయం సాధించేందుకు కృషి చేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని ఓపెన్ జిమ్, క్రీడా ప్రాంగణాన్ని ఎమ్మెల్యే స్థానిక ఎంపీపీ మిట్టపల్లి విమల, సర్పంచ్ సుదర్శన్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళా సంఘాల వీవోఏలు తమకు వేతనాలు పెంచాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. యాదవ సంఘం నాయకులు సంగ శ్రీనివాస్, సంగ సత్యనారాయణ యాదవ కుల సంఘ భవనం కోసం నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. మల్యాలలో ఓపెన్ జిమ్‌తోపాటు, ప్రజలకు అందుబాటులో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసిన సర్పంచ్ సుదర్శన్‌ను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, ఎంఈవో ఐత శ్రీనివాస్, ఎంపీడీవో శైలజారాణి, తహసీల్దార్ సుజాత, వైస్ ఎంపీపీ పోతాని రవి, అజారుద్దీన్, లంబాడిపల్లి సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, మారంపల్లి నారాయణ, జోగినపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వాగ్దేవీ విద్యార్థులకు అభినందన

మల్యాల: జాతీయ స్థాయి స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉత్సవాల్లో రాజస్థాన్‌కు వెళ్లిన మల్యాల మండల కేంద్రంలోని శ్రీవాగ్దేవీ విద్యాసంస్థల విద్యార్థులను ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శుక్రవారం అభినందించారు. జగిత్యాల నుంచి మల్యాలలోని శ్రీవాగ్దేవీ విద్యాసంస్థలకు చెందిన 8 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ పోకల నరేశ్‌ను అభినందించారు.

అంగన్‌వాడీలను పర్మినెంట్ చేయాలి



ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులు

ధర్మపురి: అంగన్‌వాడీలను పర్మినెంట్ చేయాలని, అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్మపురిలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఒకరోజు ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమిళనాడు, కేరళ, కర్నాటక రాష్ట్రాల్లో అంగన్‌వాడీలను పర్మినెంటు చేసినట్టుగా రాష్ట్రంలో సైతం చేయాలని డిమాండు చేశారు. అనంతరం ఐసీడీఎస్ సీడీపీవోకు వినతిపత్రం సమర్పించారు. అంగన్‌వాడీలు మాధవీలత, పిప్పల విజయలక్ష్మి, సీఐటీయూ జిల్లా కోకన్వీనర్ ముడుగం రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

సీడీపీవో కార్యాలయం ఎదుట ధర్నా



వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

మల్యాల: అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మల్యాల ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్లు ధర్నా చేపట్టారు. అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మల్యాల ప్రాజెక్టు పరిధిలోని మల్యాల, కొడిమ్యాల, పెగడపల్లి, గొల్లపల్లి మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లతో సీడీపీవో కార్యాలయం ఎదుట ఉదయం నుంచి సాయంత్రం వరకు ధర్నా చేపట్టారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రజిత మాట్లాడుతూ 40ఏళ్లుగా సేవలందిస్తున్నా నేటికీ కనీస వేతనం, పెన్షన్, ఈఎస్సై, ఉద్యోగ భద్రత కల్పించలేదని వాపోయారు. అనంతరం సీడీపీవో నర్సింగరాణికి వినతిపత్రం సమర్పించారు. జయప్రద, రమ, హరిప్రియ, సురేశ్, శోభ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

అనాథల అరిగోస దీక్షను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న చెట్‌పల్లి లక్ష్మణ్

మల్లాపూర్: అణగారిన వర్గాలకు అండగా మహాజన సోషలిస్టు పార్టీ(ఎంఎస్పీ) నిలుస్తుందని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చెట్‌పల్లి లక్ష్మణ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో ఎంఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 30న హైదరాబాద్‌లో ఎంఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అనాథల అరిగోస దీక్షను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సీనియర్ నాయకులు మాట్ల బుచ్చయ్య, నూతిపెల్లి రాజం, ఆకుతోట రంజిత్, జెల్ల రాజన్న, మగ్గిడి గణేశ్, కొమ్ము ప్రభాకర్, గంగరాం పాల్గొన్నారు.